క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన వెంకన్న



స్టేషన్‌ఘన్‌పూర్: నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బెలిదె వెంకన్నగుప్తా ఆదివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట రైస్ మిల్లర్లు గోలి రాజశేఖర్, గోలి సంతోష్ తదితరులు ఉన్నారు.

ఏసీని కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్



జనగామ: నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని జనగామ మున్సిపల్ చైర్ పర్సన పి.జమునలింగయ్య దంపతులు ఆదివారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందిందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన వైస్ ఎంపీపీ



స్టేషన్‌ఘన్‌పూర్: నూతన సంవత్సరం సందర్భంగా ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, తాటికొండ సర్పంచ్ చల్లా ఉమాదేవి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్, జెడ్పీటీసీ మారపాక రవి, సీఐ రాఘవేందర్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

సీపీని కలిసిన ఎస్సై



దేవరుప్పుల : న్యూ ఇయర్ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథన్‌ను ఎస్సై మునావత్ రమేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అధికారులను, సిబ్బందిని సమన్వయపరుస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించాలని సూచించారని ఎస్సై తెలిపారు.

దుస్తుల పంపిణీ



జఫర్‌గఢ్: రేగడితండా శివారు టీబీతండా వద్ద ఉన్న మా ఇల్లు ప్రజాధరణ అనాథ ఆశ్రమ విద్యార్థులకు సాయి అనుగ్రహ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు కిషోర్, సంస్థ సభ్యులు కలిసి రూ.లక్ష 28 వేల విలువ చేసే దుస్తులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఉప్పలయ్య మాట్లాడుతూ ఆశ్రమానికి సాయి అనుగ్రహ సంస్థ దుస్తులు అందజేయడం అభినందనీయమన్నారు. చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు కవిత, శ్రీలత ఉన్నారు.

నియామకం

జనగామ రూరల్: ఖమ్మం పట్టణంలో డిసెంబర్ 29,30,31 తేదీల్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా జనగామ జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న ఎదునూరి వెంకట్రాజం నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. వెంకట్రాజం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీపీఎం వరంగల్ డివిజన్ కార్యదర్శిగా పని చేశారు. సంఘం అభివృద్ధికి కృషి చూస్తూ వ్యవసాయకార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈయనతో పాటు సింగారపు రమేష్, ఎన్నకూస కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియామకమయ్యారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన తూడి అంజయ్య (59) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య సంఘం నాయకులతో కలిసి శ్రీమన్నారాయణపురం చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంజయ్య, రవి తదితరులు ఉన్నారు.



జనగామ: ఉప్పలమ్మ ఆలయంలో పూజలు



కొడకండ్ల: కస్తూర్బాలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థినులు





జనగామ: ముగ్గు వేస్తున్న మహిళలు



జనగామ: బతుకమ్మకుంట దుర్గామాత ఆలయంలో..



బచ్చన్నపేట: సిద్దేశ్వరాలయంలో..

అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శనివారం అర్ధరాత్రి 2023 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకులు కట్‌చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇళ్ల ఎదుట రంగులతో ముగ్గులు వేసి న్యూ ఇయర్‌కు ఆహ్వానం పలికారు. నూతన సంవత్సరంలో శుభం కలుగాలని కోరుతూ భక్తులు దేవాలయాలు, చర్చిల్లో పూజలు, ప్రార్థనలు చేయగా సందడి నెలకొంది. వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందో బస్తు, పెట్రోలింగ్ చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి: కేక్ కట్ చేస్తున్న యువకులు



జఫర్‌గఢ్: న్యూ ఇయర్ సంబురాల్లో ఆర్యవైశ్య మహిళలు, చిన్నారులు



పాలకుర్తి టౌన్: ముగ్గువేస్తున్న గృహిణి



రఘునాథపల్లి: పోలీస్‌స్టేషన్ ఎదుట కేక్ కట్ చేస్తున్న ఎస్సై వీరేందర్



దేవరుప్పుల: కడవెండి చర్చిలో ప్రార్థన చేస్తున్న విచారణ గురువు ఆనంద్



చిల్పూరు: వేడుకల్లో సెనెర్జియా గ్రూపు చైర్మన్ జీడి జాన్



బచ్చన్నపేట చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్

శబరిమలకు బయల్దేరిన మాలధారులు



జనగామ: శబరిమలకు బయలు దేరిన స్వాములు



కొడకండ్ల: ఇరుముడులతో..

జనగామ: మండల దీక్షబూని, అత్యంత నిష్టతో స్వామికి పూజలు చేసిన అయ్యప్పలు, మాలావిరమణ కోసం ఆదివారం శబరిమలకు బయలుదేరారు. బాణాపురం అయ్యప్ప స్వామి దేవాలయం, మహంకాళి అమ్మవారి టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బ్రహ్మశ్రీ పుచ్చ నరసింహమూర్తి ఆశీస్సులతో నెత్తిన ఇరుముడితో బయలుదేరారు. గురుస్వామి, స్వాములు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, శివమణి, మామిడాల రాజు, కాసర్ల భాస్కర్, దయ్యాల సమ్మయ్య వారిని సాగనంపారు.

ఇరుముడులతో..

కొడకండ్ల: నియమ నిష్టలతో 41 రోజుల పాటు దీక్షను నిర్వహించిన అయ్యప్ప స్వాములు మాలవిరమణ కోసం ఆదివారం శబరిమలకి బయలుదేరారు. మండలకేంద్రంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో గురుస్వామిచే ఇరుముడులు కట్టుకొన్న స్వాములు శబరిమలకు వెళ్లారు.

అయ్యప్ప పడిపూజ

చిల్పూరు: దేశాయితండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఆదివారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు భూక్యస్వామినాయక్–అరుణ దంపతులు అయ్యప్ప పడిపూజ, సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు రామకృష్ణ, వెంకట్రాజం వేద మంత్రాల నడుమ నిర్వహించిన కార్యక్రమంలో మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి, కిషోర్, వెంకట్రాజం, యాక్య, రాజిరెడ్డి, స్వాములు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బండి సంజయ్

జనగామ: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప ఆధ్వర్యంలో రూపొందించిన కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. బీరప్పతో కలిసి సంజయ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

బచ్చన్నపేట: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రాష్ట్ర ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రింట్ చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. ప్రజలు నూతనత్వాన్ని కోరుకుంటున్నారని, క్యాలెండర్లను గడప గడపకు కార్యకర్తలు పంపిణీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, నాయకులు చెంద్రమౌళి, గద్ద రాజు, జలేందర్, రాంబాబు, నరేందర్‌రెడ్డి, వెంకటేష్, కిషన్, ప్రవీణ్‌కుమార్, రామచంద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ గ్రహీతకు సత్కారం



ఎల్లస్వామిని సత్కరిస్తున్న గ్రామస్తులు

రఘునాథపల్లి: ఓయూలో అత్యున్నత గౌరవం దక్కించుకున్న ఇబ్రహీంపూర్‌కు చెందిన చింత ఎల్లస్వామిని అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 'తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు–పరిష్కారాలు, రైతు కుటుంబాలు స్థితిగతు' అనే అంశంపై పరిశోధన చేశారు. ఆయన సమర్పించిన థీసిస్‌కు ఉస్మానియా యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ప్రకటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గ్రామ పెద్దలు, యువకులు ఎల్లస్వామిని పూలదండలు, శాలువాలతో అభినందనలు తెలిపారు. అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గ్యార నాగరాజు, గ్యార నర్సింగరావు, జోగు సంపత్, చింత నరేష్, గ్యార పెద్ద నాగరాజు, జోగు కుమార్, శ్రీకాంత్, సురేష్, నరేష్, నరేష్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జనగామ రూరల్: పట్టణంలోని శ్రీఅరబిందో స్కూల్ 1994–95 పదో తరగతి బ్యాంచ్ విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని శ్రీసాయిరాం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, పాధ్యాయులు హాజరు కాగా వారిని శాలువాలతో సత్కరించారు. చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

జనగామ రూరల్: జనగామ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన గందమల్ల శ్రీకాంత్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో ప్రమాదం జరగడంతో శస్త్ర చికిత్స చేశారు. కుటుంబం గడవక పోవడంతో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి విషయం తెలుపగా సీఎం రిలీఫ్ ఫండ్‌నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును మున్సిపల్ చైర్మన్ పోకల జమున చేతుల మీదుగా అందజేశారు.

వృద్ధాశ్రమానికి బియ్యం..



నూతన సంవత్సరం సందర్భంగా సమగర మోచి యువజన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం నాయకుడు చంద్రగిరి దుర్గేష్ మాట్లాడుతూ డబ్బును వృథా చేయకుండా పేదవారికి సహాయం చేయాలన్నారు. మహేష్, సాయి, కార్తీక్, సురేష్, సన్నీ, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం

బచ్చన్నపేట: పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఆ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని మండలంలోని పోచన్నపేట గ్రామ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూర్తి అన్నారు. ఆదివారం పాఠశాల 2002–03 ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థుల నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాఠశాల ఎదుట ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు కార్తీక్ శర్మ, రాజు, శివకుమార్, వెంకటేష్, పర్షరాములు, నర్సింహులు, షఫీ, ప్రశాంత్, అనిల్, జయపాల్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలి



క్రీడాకారులు, నిర్వాహకులతో వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్‌గౌడ్

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడాపోటీల్లో గెలుపోటములు సహజమని, ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని నమిలిగొండలో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా 18వ రోజైన ఆదివారం జర్నలిస్టులు, కడియం ఫౌండేషన్ జట్లకు ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మ్యాచ్‌ను ప్రారంభించి ఒక జట్టు తరపున ఆడారు. నాయకులు బానోత్ రాజేష్‌నాయక్, కడియం ఫౌండేషన్ అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, హఫీజ్, యాట అశోక్, రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ



నేత్రాలు సేకరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు ప్రాంతానికి చెందిన జిల్లా శ్రీనివాస్ (33) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యుల అనుమతి మేరకు ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లను సేకరించారు. అనంతరం నేత్రాలను ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి తరలించినట్లు రీజియన్ చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ తెలిపారు. అధ్యక్షుడు ఉప్పలయ్య, కృష్ణజీవన్ బజాజ్,చిదురాల బాబు, వెంకన్న, వేణుగోపాల్, అశోక్ పాల్గొన్నారు.

ఎండీఆర్‌టీకి యాదగిరి ఎంపిక



యాదగిరిని సన్మానిస్తున్న బ్రాంచి మేనేజర్

స్టేషన్‌ఘన్‌పూర్: ఎల్ఐసీలో ఎండీఆర్‌టీ (మిలియన్ డాలర్స్ రౌండ్ టేబుల్) సమావేశానికి మండలంలోని శివునిపల్లికి చెందిన ఎల్ఐసీ అడ్వయిజర్ గోరంతల యాదగిరి ఎంపికయ్యారు. ఎండీఆర్‌టీకి ఎంపికతో త్వరలో అమెరికాలో జరిగే ప్రతిష్టాత్మకమైన సన్మానానికి ఎంపికైన యాదగిరిని స్థానిక ఎల్ఐసీ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం.సదాకోటి తదితరులు ఆదివారం ఘనంగా సన్మానిచాంచారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఎల్ఐసీ మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్‌సమావేశానికి, సన్మానానికి ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని, సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఐసీ బ్రాంచి ఉద్యోగులు హుస్సేన్, విద్యాసాగర్, ఎల్ఐసీ ఏజెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



ప్రమాదకరంగా రోడ్డు కల్వర్టు

దేవరుప్పుల మండలంలోని కడవెండి రెవెన్యూ శ్రీవానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి గుట్టతోపాటు పొట్టిగుట్టతండాకు అనుసంధానమైన రోడ్డుకు అడ్డంగా కల్వర్టు అసౌకర్యంగా ఉండి ప్రమాదాలకు నెలవుగా మారింది. మాధాపురం నుంచి కడవెండి తాళ్లచెరువు కట్టుకాల్వపై అధికారుల పర్యవేక్షణ లోపంతో అప్పటి కాంట్రాక్టర్ కనీస ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డుపై కల్వర్టు ప్రాంతంలో ఇరుకైన రోడ్డుగా మారి వాహనదారులతోపాటు పాదచారులు రాత్రివేళల్లో ఇబ్బందులకు గురౌతున్నారు. రోడ్డు వెడల్పు ఉండేలా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. - దేవరుప్పుల

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
ధర్మేందర్, పీఆర్ ఏఈ, దేవరుప్పుల
ఫోన్‌నంబర్ : 9866089619

విద్యార్థులకు ప్లేట్ల బహూకరణ



జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ సామల ఉపేందర్ తన పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం ప్లేట్లు బహూకరించారు. చిన్నప్పుడు తాను చదువుకున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ శాఖ బృందం సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలను ఉపేందర్ జరుపుకున్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం సురేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, జోనల్ చైర్మన్ శ్రీనివాస్, కార్యదర్శి మధుసుదన్, ఎన్వీ చిద్విలాస్, విజయలక్ష్మి పాల్గొన్నారు.